# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 302 | వరంగల్ | మంగళవారం, 08 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02





## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ప్రజావాణిలో 422 అర్జీలు స్వీకరించిన కలెక్టర్



**పాలకుర్తి వాణి, జనగామ :** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన "ప్రజావాణి" కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులను తీసుకుంటూ వారి సమస్యల తక్షణ పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం (422) దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈరోజు ప్రజావాణికి వచ్చిన కొన్నింటి దరఖాస్తుల వివరాలిలా ఉన్నాయి. దేవరుప్పుల మండలం, దేవరుప్పుల గ్రామానికి చెందిన కడారు లక్ష్మా రెడ్డి, 0.05 గుంటల భూమిని కొత్త పాస్ పుస్తకంలో నమోదు చేయాలని మనవి చేస్తూ దరఖాస్తు చేసుకున్నారు. లింగాలఘనపురం మండలం, వనపర్తి గ్రామానికి చెందిన గంగపురం సుశీల, తన వ్యవసాయ భూమిని పట్టా చేయగలరని, అలాగే పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించగలరని విజ్ఞప్తి చేస్తూ దరఖాస్తు చేసియున్నారు. బచ్చన్నపేట మండలం, లింగంపల్లి గ్రామానికి చెందిన కర్ర రాం రెడ్డి, తాను దివ్యాంగులని, పింఛను రావడం లేదని, సదరం సర్టిఫికెట్ ఉందని, ఈ విషయమై పింఛను మంజూరు చేయగలరని ప్రార్థిస్తూ ఆర్జీ ద్వారా కోరారు. పాలకుర్తి మండలం, ముత్తారం గ్రామానికి చెందిన కొండ కరుణాకర్ రెడ్డి, తను రెండు ఎకరాల కుష్కీ భూమిని కొన్నారని, రికార్డు ప్రకారం సర్వే నంబర్ లో లేదని, ఈ క్రమంలో భూమి సర్వే చేశారని, సర్వే నంబర్ ప్రకారం పాస్ పుస్తకం ఇప్పించుట గురించి దరఖాస్తును సమర్పించినారు. ఘనపూర్ (స్టేషన్) మండలం, ఇంద్ర నగర్ కు చెందిన చింత అనూష, తనది నిరుపేద కుటుంబం అని, కూలి పని చేసుకొని జీవనం సాగిస్తున్నారని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని వినతిని అందించారు. ఈ ప్రజావాణిలో డీఆర్డీఓ భాస్కర్, సీపీఓ చినకోట్యా నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డికి కడియం కృతజ్ఞతలు

**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘనపూర్ :** నియోజకవర్గ పరిధిలోని ధర్మసాగర్ మండలం నారాయణగిరి ప్రభుత్వ పాఠశాలను 'తెలంగాణ పబ్లిక్ స్కూల్'గా ఎంపిక చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హర్షం వ్యక్తం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను కేటాయించినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ధర్మసాగర్ మండలం నారాయణగిరి ప్రభుత్వ పాఠశాలను సుమారు ₹10 కోట్ల వ్యయంతో కార్పొరేట్ స్థాయి వసతులతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా అభివృద్ధి చేయడంతో పాటు ఈ పబ్లిక్ స్కూల్ ద్వారా ప్రీప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు.


WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745






# సోమేశ్వర సన్నిధిలో లక్ష బిల్వార్చన, చండి యాగం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :**

శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణ మాస ఉత్సవంలో భాగంగా సోమవారం స్వామివారికి లక్ష బిల్వర్చన, కుంకుమార్చన, తులసి అర్చన, చండీయాగం కార్యక్రమలు అత్యంత వైభోవో పేతంగా నిర్వహించారు. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, దేవగిరి సంతోష్, శ్యామ్, భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.





# బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** తెలంగాణ లో దాదాపు 40 వేల మంది విద్యార్థులకు రావాల్సిన 15వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలు చెల్లించాలి అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ఛలో అసెంబ్లీ నినాదం తో అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇవ్వగా పాలకుర్తి మండల భారతీయ జనతా పార్టీ నాయకులు వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అని మండల అధ్యక్షులు మారం రవికుమార్ అన్నారు.బిజెపి నాయకులను అరెస్ట్ చేయడంపై పెట్టిన శ్రద్ధ విద్యార్థుల ఫీజు బకాయిల పైన పెడితే బాగుంటుంది అని ఇప్పటికి అయినా పూర్తి ఫీజు రీయింబర్స్ చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు దొంగరి మహేందర్, కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, బీజేవైఎం మండల అధ్యక్షుడు గొనె అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషక వారోత్సవాలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పోషకాహార వారోత్సవాల లో భాగంగా CBE ఈవెంట్స్ ఈరవెన్ను లో ఘనంగా నిర్వహించారు. పోషకాహారం, ముర్రు పాలు, అనుబంధ హారం ,ప్రీస్కూల్, డ్రాప్ అవుట్ పిల్లలు,బాల్య వివాహాలు పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ B. మల్లీశ్వరి సర్పంచ్ గాదరి కుమారస్వామి, సెక్రటరీ G. మంజుల, వార్డు మెంబర్ కోడిశాల అయోధ్య, కారోబార్ అనుముల కుమార్, అంగన్వాడి టీచర్స్ M. అరుణ, G. స్వరూపరాణి, ఆయా M. సరోజ,ఆశాకర్యకర్త K. భాగ్య, తల్లులు పిల్లలు కిశోర్ బాలికలు పాల్గొన్నారు.






## జీవో 97ను రద్దు చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్

# పాలిటెక్నిక్ అధ్యాపకుల నిరస

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** పాలిటెక్నిక్ విద్యను కార్మిక శాఖ పరిధిలోకి తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ స్టేషన్‌ఘన్‌పూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపక బృందం వినూత్న రీతిలో నిరసన చేపట్టింది. గడ్డపారలు, గంపలు చేతబట్టి కార్మికుల తరహాలో నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన GO 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. "పాలిటెక్నిక్ విద్య సాంకేతిక విద్య కార్మిక విద్య కాదు", "GO 97ను రద్దు చేయాలి.. పాలిటెక్నిక్ విద్యను కాపాడాలి" అంటూ అధ్యాపకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు. పాలిటెక్నిక్ కళాశాలలను ప్రస్తుత సాంకేతిక విద్యా వ్యవస్థ నుంచి వేరుచేసి నైపుణ్య ఆధారిత వ్యవస్థలోకి తీసుకురావడం వల్ల డిప్లొమా విద్య స్వరూపం, విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలు, SBTET వ్యవస్థ, సిబ్బంది సర్వీస్ అంశాలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని అధ్యాపకులు తెలిపారు. డిప్లొమా పూర్తిచేసిన విద్యార్థులకు ఉన్నత విద్యలోకి వెళ్లే అవకాశాలు, ముఖ్యంగా ECET ద్వారా ఇంజినీరింగ్‌లో లేటరల్ ఎంట్రీ వంటి అంశాలపై పూర్తి స్పష్టత అవసరమని పేర్కొన్నారు. GO 97పై విద్యార్థులు, అధ్యాపకుల ఆందోళనలకు ఇదే ప్రధాన కారణాల్లో ఒకటిగా తాజా నివేదికలు పేర్కొంటున్నాయి.



## ప్రశాంత వాతావరణంలో గణేష్

# ఉత్సవాలను జరుపుకోవాలి

■ **సీఐ భరత్ సుమన్**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సిఐ భరత సుమన్, ఎస్సై దూల పవన్ కుమార్ అన్నారు.పాలకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో జరగనున్న గణేష్ ఉత్సవాల సందర్భంగా, గణేష్ మండపాల నిర్వాహకులు డీజే ఆపరేటర్లతో పాలకుర్తి పోలీసుల ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.సీఐ భరత్ సుమన్, ఎస్ఐ దులం.పవన్ కుమార్ పాలకుర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341